కర్నూలు | నంద్యాల
వార్త
|| డిసెంబర్ , 2022 ఆదివారం పేజీలు 4

# క్రీడలతో సమాజ శ్రేయస్సు ..టీజీ వెంకటేష్

**కర్నూలు, డిసెంబరు 10, ప్రభాతవార్త :**

నిత్యం విద్యార్థులు క్రీడా సాధన చేసి పతాకాలు సాధించి తద్వారా సమాజ శ్రేయస్‌కు ఉపకారం చేస్తారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా క్రీడల్లో సాధన చేసి తల్లిదండ్రులకు జిల్లాకు రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. మీకు పేరు వస్తే మాకు గుర్తింపునిచ్చినట్లేనని ఆయన వ్యాఖ్యానించారు. క్రీడా రంగాన్ని ప్రభుత్వం మరింత ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు. తాము పదవిలో ఉన్న లేకున్నా క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అత్తిలిటీకి అసోసియేషన్ కార్యదర్శి సి హర్షవర్ధన్ ,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు. ప్రతినిధులు ఓబన్న తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# రైతుల్లో తుఫాన్ గుబులు

**రైతుల్లో తుఫాన్ గుబులు పుట్టిస్తుంది తుఫాన్ హెచ్చరిక నేపథ్యంతో అన్నదాత అందోళనతో కొట్టుమిట్టాడుతున్నారు. చివరి గింజలు చేతికి అందే సమయంలో తుఫాన్ గండం రైతులకు కునుకు లేకుండా చేస్తుంది. తుఫాన్ మరింత బలపడి తీవ్రతుఫాన్‌గా మారితే అన్నదాతకు మరింత నష్టం చేకూరే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.**







**పగిడ్యాల, కోవెలకుంట్ల, బండిఆత్మకూరు, డిశంబరు 10, ప్రభాతవార్త**

బంగాళఖాతంలో అల్పపీడనవల్ల ఏర్పడటంతో మాండూస్ తుఫాన్వల్ల వర్షం పడటంతో రైతులు అందోళన చెందుతున్నారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు వర్షం పడటంతో వరిపంట నూర్పిడిచేసి అరబెట్టిన రైతులు తడిసిపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో పగిడ్యాల మండలంలో 1305 ఎకరాలలో వరిసాగుచేశారు. వరిపంట అశాజనకంగా దిగుబడి వచ్చింది. వరిపంటను రాసులుపోసి తాట్‌ఫారాలతో కప్పివుంచినా మాండూస్ తుఫాన్ వల్ల వర్షంపడి తడిసిపోవడంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టపోయామనీ రైతులు తెలిపారు. " మూగ్గే నక్కపై తాటికాయపడ్డ " చందంగా తమ పరిస్థితి నెలకొందనీ రైతులు చెప్పారు. ప్రకృతిపై అధారపడి జీవనం సాగిస్తున్న వ్యవసాయ రంగం అశల జూదంగామారిందనీ మండల రైతులు వాపోతున్నారు.

**కోవెలకుంట్ల :** చేతికి వచ్చిన పంటను గంగ పాటు కావడమంటే ఇదే మరీ అష్ట కష్టాలు పడి పంటు పడిండస్తే తుపాన్ దెబ్బకు రైతులు నానా ఇబ్బందులు పడు తున్నారు. వ్యవసాయసబ్ డివిజన్‌లో బావులు, చెరువులు,బోర్ల కి oద, కెసి,తెలుగుగంగ, యస్‌అర్‌బిసి, కుందూనది అనుసందానము రైతులు విస్తారముగా ఖరీఫ్‌లో వరి పంటను సాగు చేశారు. గత మూడు వారాల వర్షాలకు తట్టుకుని రైతులు నాని కష్టాలు పడి పంటను పడించారు. ప్రస్తుతము వరి దాన్యము కలాల్లో ఎండు తున్నప తరుణములో బంగాళాఖాతములో ఏర్పడిన అల్ప పీడనము దెబ్బకు రైతులు లబోదిదిబో అంటున్నారు.

కొంత మంది రైతు లు వరిచ పంటను రోడ్ల వెంట అరబెట్టారు. శుక్రవారమ యు రాత్రి నుండి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటము రైతులు పంటను కపాడుకునేందుకు వాటికి టార్‌పాల్ పంటను కప్పి రక్షించుకుంటున్నారు. దీనికి తోడు మరో నాల్గు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావ రణ శాఖ హెచ్చరికులు జారీ చేయ డముతో రైతు కుదేలు అవుతున్నారు పొరపాటు కుండ పోత వర్షాలు కురుస్తే రోడ్ల వెంటను కళ్లాల్లో అరబెట్టిన వరి దాన్యము మొలకెత్తుతాయని రైతులు అందోళన చెందుతున్నారు.

**బండిఆత్మకూరు, :** రైతుల్లో తుఫాన్ గుబులు పుట్టిస్తుంది తుఫాన్ హెచ్చరిక నేపథ్యంతో అన్నదాత అందోళనతో కొట్టుమిట్టాడుతున్నారు. చివరి గింజలు చేతికి అందే సమయంలో తుఫాన్ గండం రైతులకు కునుకు లేకుండా చేస్తుంది. తుఫాన్ మరింత బలపడి తీవ్రతుఫాన్‌గా మారితే అన్నదాతకు మరింత నష్టం చేకూరే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి కూడ పంటలు సరిగా పండక ఈకారు పంట మీద రైతులు అశలు పెంచుకుంటే తుఫాన్ వారి అశలమీద నీళ్లుచల్లే అవకాశం ఉందని అందోళన వ్యక్తం చేశారు. బండిఆత్మకూరు మండలంలో ఈఏడాది వరిసాగు విస్తారంగా పం డింది. రైతులు మం డలంలో అన్ని గ్రామాల్లో వరిసాగు చేశారు. అని న్న చోట్ల వరి కోత దశకు చేరుకుంది. ఇప్పటి కే పలు గ్రామాల్లో వరికోతలు కోసి కలాల్లో ధాన్యాలు ఉంచగా కొని న్న చోట్ల వరి కోతలు అపివేశారు. కోత దశకుచేరుకున్న వరి చేతికి అందు తుందోలేదోనని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక పెద్ద మొత్తాల్లో పెట్టుబడి పెట్టి రైతులు వరిపంటను పండించారు. పలువురు రైతులు అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్‌కారణంగా పంటలు ఎక్కడ దెబ్బతింటాయోనని, అప్పుల ఊబిలో కూరుకుపోతామని రైతులు అందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా పలుగ్రామాల్లో దాదాపు 15 వేల ఎకరాలు వరిసాగు కోతకు సిద్దంగా ఉంది. మండల అధికారులు స్పందించి దెబ్బతిన్న వరిపంటను వ్యవసాయ అధికారులు అంచనా వేసి రైతులను ఆదుకోవాలని రైతులు వాపోయారు. పంట నష్టం అంచన వేసి నష్టపరిహారం అందేవిధంగా చూడాలని రైతులు అధికారులను కోరారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో
# సుప్రీంకోర్టు న్యాయమూర్తి

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న న్యాయమూర్తి
- న్యాయమూర్తిని ఆశీర్వదించిన పీఠాధిపతి

**మంత్రాలయం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శివరాజ్ పాటిల్ శనివారం మంత్రాలయం విచ్చేశారు. శ్రీమఠం అధికారులు న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.



## మద్దిలేటిస్వామి క్షేత్రానికి వెళ్లే ..
# భక్తులకు తప్పని ఇక్కట్లు



ఆర్ఎస్ రంగాపురం ముఖద్వారం వద్ద వర్షం కారణంగా ఇబ్బందులు పడుతున్న భక్తులు

**బేతంచెర్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు బస్సు షెల్టర్ లేకపోవడంతో శనివారం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. డోన్ నుండి, కర్నూలు వైపు నుండి ఏ ప్రాంతం నుండి అయిన వచ్చిన భక్తులు ఆర్ఎస్ రంగాపురం మీదుగా మద్దిలేటిస్వామి క్షేత్రాన్ని చేరుకోవాల్సి ఉంటుంది. పలువురు భక్తులు రంగాపురంలో దిగి అక్కడి నుండి క్షేత్రానికి వెళ్లడం జరుగుతుంది. అయితే స్వామివారి క్షేత్రానికి వెళ్లే భక్తులు వాహనాల కోసం వేచి ఉండే సమయంలో తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలతో శనివారం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఆలయ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న అధికారులు, పాలకులు బస్సు షెల్టర్ ఏర్పాటు పై కూడా దృష్టిసారించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు.

## పల్లె నుంచే న్యాయ రాజధాని కోసం
# ఉద్యమాన్ని కొనసాగిస్తాం

- వికేంద్రీకరణను సాధించడమే ధ్యేయం
- రాష్ట్రానికి విపక్షాలు ఉండటమే ఖర్మ ...!
- వైసీపీ నేత సందే విక్రమ్






**కోడుమూరు, డిసెంబర్ 10 , ( ప్రభాతవార్త ) :** పల్లెల నుంచే న్యాయ రాజధాని కోసం ఉద్యమాన్ని కొసాగిస్తామని కోడుమూరు నియోజకవర్గ వైసీపీ నేత సందే విక్రమ్ స్పష్టం చేశారు. శనివారం వికేంద్రీకరణలో భాగంగా గూడూరులో వైసీపీ నేత సందే విక్రమ్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఒక పక్క వాన కురుస్తున్నా వికేంద్రీకరణ సభ ముగిసే వరకు ప్రజలు వేచి ఉన్నారు. ముందుగా స్థానిక చర్చి నుంచి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వైసీపీ శ్రేణులు జై జగన్, కోట్ల హర్ష నాయకత్వం వర్ధిల్లాలి అంటూ, వికేంద్రీకరణపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం స్థానిక పాతబస్టాండులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి సందే విక్రమ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సారధ్యంలో వికేంద్రీకరణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి సాధించేందుకు ఒక పక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. వికేంద్రీకరణతో విశాఖ, అమరావతి, కర్నూలు ప్రాంతాలు అభివృద్ధి సాధించడం ప్రతి పక్షాలకు ఇష్టం లేదన్నారు. మూడు రాజధానులపై ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా వికేంద్రీకరణ సాధించేందుకు ఊరూరా తిరిగి ప్రజలను చైతన్యం చేసి కర్నూలు న్యాయ రాజధానిని సాధిస్తామని తేల్చిచెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న పథకాల వల్ల నేడు ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశలో పయనిస్తొందన్నారు. అమ్మఒడి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, చేయూత, ఆసర, రైతు భరోస, చేనేతతో పాటు అన్ని రంగాలలో జీవనం సాగించే వారి కోసం ఆర్థికం సహాయం అందిస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలు అమలు పరుస్తుంటే వీటికి ప్రజలంతా ఆకర్సితులవుతున్నారని, వాటిని చూసి ఓర్వలేక తెలుగు దేశం పార్టీ బాదుడే బాదుడే, ఇదేం ఖర్మ అంటూ విమర్శలు చేయడంపై ఆయన టీడీపీపై నిప్పులు చెరిగారు. గత మూడున్నర ఏళ్ల నుంచి వైకాపా అమలు పరుస్తున్న పథకాలు ప్రతి ఒక ఇంటికి అందించామని, వీటిలో ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా రాజకీయాలకతీతంగా పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. టీడీడీ హయంలో ప్రజలను మభ్యపెడుతూ ఏమి సాధించలేక పోయారని దుయ్యబట్టారు. టీడీపీ సాధించలేనిది నేడు వైకాపా సాధిస్తుంటే తట్టుకోలేక పోతున్నారని,

అలాంటి ప్రతిపక్ష టీడీపీ పార్టీ నేడు రాష్ట్రంలో ఉండటం సిగ్గుచేటన్నారు. అలాగే పెట్రోల్, డిజిల్, నిత్యావసర సరుకుల ధరల పెంపు రాష్ట్రానికి సంబందంలేదని, దీనిపై కూడ టీడీపీ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతి పక్షాలు ఎన్ని కూయుక్తులు పన్నినా వచ్చేది మళ్లీ రాష్ట్రంలో వైకాపా అధికారం చేపట్టడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు.

## మందు బాబులకు అడ్డగా...
# ఆరోగ్య ఉప కేంద్రం



ఆరోగ్య ఉప కేంద్రంలో మద్యం సీసా, తంసప్ బాటిల్




ఆరోగ్య ఉప కేంద్రానికి తాళం వేయకుండా ఉన్న దృశ్యం

**జూపాడుబంగ్లా, డిశంబర్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నా.. ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం కారణం ప్రభుత్వ ఆశయం నీరుగారి పోతుంది. ఆరోగ్య సిబ్బంది విధులు ముగించుకుని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి తాళాలు వేయకుండా వెళ్లిపోవడంతో ఆ కేంద్రం మందు బాబులకు అడ్డగా మారింది. జూపాడుబంగ్లా మండలంలోని 80. బన్నూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఆరోగ్య ఉప కేంద్రంలో ఒక రెగ్యూలర్ ఏఎన్ఎం, ఒక సచివాయ ఏఎన్ఎం తోపాటు ఎంఎల్‌హెచ్‌పి, ముగ్గురు ఆశ కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల జరిగిన కౌన్సిలింగ్‌లో రెగ్యూలర్ ఏఎన్ఎం బదిలీ కాగా సచివాలయ మహిళా ఆరోగ్య కార్యకర్త నాలుగు రోజులుగా సెలవుపై వెళ్లినట్లు తెలుస్తుంది. ఆరోగ్య కేంద్రంలోని గదులకు తాళాలు వేశారని, ముందు భాగంలోని వరండాకు తాళం వేయకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వదిలి వెళ్లడంతో మందు బాబులకు అడ్డగా మారిందని గ్రామస్థులు తెలిపారు. రాత్రి వేళల్లో మద్యం సేవించి మద్యం, బాటిల్‌లు, కూల్‌డ్రింక్సు బాటిల్‌లు అక్కడే పడేసి పోతున్నారని చుట్టు పక్కన వున్న ప్రజలు తెలిపారు. రాత్రి అయిందంటే ఆరోగ్యకేంద్రం వద్ద మందు బాబుల ఆగడాలు మితిమీరి పోవడంతో చుట్టు ప్రక్కన నివాసం వున్న ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి రాలేకపోతున్నారన్నారు. మహిళలు ఒంటరిగా బయటకు రాలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆరోగ్య ఉప కేంద్రానికి తాళాలు వేయకుండా మద్యం కేంద్రంగా మార్చిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# హిందూ ధర్మం కోసం దేశవ్యాప్తంగా శౌర్యయాత్ర






**కర్నూలు విద్య, డిసెంబరు 10, ప్రభాతవార్త :** అయోధ్య శ్రీరామ జన్మభూమిలో భవ్యమైన, దివ్యమైన శ్రీరామ మందిర నిర్మాణం జరుగుతున్న సందర్భంగా అలాగే గీత జయంతిని పురస్కరించుకుని హిందూ ధర్మం ప్రపంచం నలుమూలల చాటాలనే సదుద్దేశ్యంతో దేశవ్యాప్తంగా భజరంగ్‌దళ్ శౌర్య యాత్ర నిర్వహిస్తున్నట్లు విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, బిర్రు ప్రతాప్‌రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరులు తెలిపారు. ఈ యాత్ర శనివారం సాయంత్రం స్థానిక దేవనగర్, కృష్ణానగర్, బిర్లాగేట్, సి క్యాంపు, గాయత్రి ఎస్టేట్ మీదుగా వినాయక ఘాట్ వద్ద సత్యనారాయణ స్వామి దేవాలయం వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిర్లా గేట్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ కొన్ని వందల ఏళ్లు హిందూ ధర్మంపై విదేశీయుల దాడి జరిగినా చెక్కు చెదరని గొప్ప చరిత్ర హిందూ ధర్మానిదని అన్నారు. ప్రపంచంలోనే అన్ని కులాలు, అన్ని మతాలకు సమానత స్వేచ్ఛ, బావ ప్రకటన హక్కు కలిగించిన ఏకైక దేశం భారతదేశమని వారు స్లాగించారు. ఈ కార్యక్రమంలో హిందూ యువకులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

# కర్నూలు సహకారా బ్యాంక్ రూ.3500 కోట్లుతో టర్నోవర్

**గోనెగండ్ల డిశంబరు 10 ప్రభాతవార్త :** కర్నూలు సహకార బ్యాంక్ రూ.3500కోట్లతో టర్నోవర్ జరుగుతుందని సహకార బ్యాంక్ సీఈవో రామాంజినేయులు అన్నారు. శనివారం హెచ్ కైరవాడి గ్రామంలో సహకార బ్యాంక్ అవరణంలో ఆఫ్కా మల్టీపర్స్ స్ కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించారు. షాపింగ్ కాంప్లెక్స్ ను సహకార బ్యాంక్ అధ్యక్షురాలు లక్ష్మిదేవమ్మ, ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రూ.14లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించినట్లు తెలిపారు. అనంతరం రామాంజినేయులు మాట్లాడుతూ సహకార బ్యాంక్లు లాభాల బాటలో నడవాలని అనేక రుణ సదుపాయాలను కల్పించిదన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జమ్మన్న అనే రైతు హెచ్ కైరవాడి సహకార బ్యాంక్లో రూ.6లక్షల రుణం తీసుకున్నాడు అయితే గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఆయన పేరు మీద ఇన్సూరెన్స ఉండటంతో రూ.2లక్షలు చెక్కును జమ్మన్న బార్య దుగ్గెమ్మకు సహకార సంఘం అధ్యక్షురాలు లక్ష్మిదేవమ్మ అందజేశారు. హెచ్ కైరవాడి సహకార బ్యాంక్ను మల్టీ పర్పస్ బ్యాంక్గా గుర్తించినట్లు తెలిపారు. దీంతో ఇక్కడ బంగారు రుణాలు, భూమి రుణాలు ఇతర వ్యాపార రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్రెడ్డి, గోపాల్రెడ్డి, ఎంపీపీ నసూరుద్దీన్, బాస్కర్రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ మన్సూర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు బందెనవాజ్, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్కుమార్, దొరబాబునాయుడు, ఉసేన్పటేల్ సిబ్బంది పాల్గొన్నారు.



## జగన్ పాలనలో పూర్తిగా వెనుకబడిన రాష్ట్రం
### :- మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి



**పెద్దకడుబూరు, డిసెంబరు 10, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిపోయిందని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దొడ్డిమేకల, హెచ్ మురవని గ్రామాల్లో క్లస్టర్ ఇంచార్జ్, లీగల్ సెల్ తాలుక అధ్యక్షులు బాబురావు ఆద్వర్యంలో సిఎం జగన్మోహన్రెడ్డితో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా తిక్కారెడ్డి, టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్రెడ్డిలు మాట్లాడుతూ ఒక్క చాన్స్ పేరుతో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన జగన్మోహన్రెడ్డి అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని ఎద్దేవ చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలిచ్చి అందరిని మోసం చేశారన్నారు. ప్రజలు జగన్రెడ్డితో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంతో సమస్యలు తెలుసుకుని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసింహరెడ్డి, అయ్యప్ప, హరిశ్చంద్రారెడ్డి, ధర్మన్న, లక్ష్మీకాంతరెడ్డి, సత్యన్నగౌడ్, రంగన్న, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## 2024లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం



**ఆదోని, డిసెంబరు 10, ప్రభాతవార్త :** 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని తెదేపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి గడ్డ ఫకృద్దీన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఏ ఒక్క రూపాయి కూడా ముస్లిం మైనార్టీలకు ఇవ్వలేదన్నారు. ఎలాంటి అభివృద్ది లేదు..సంక్షేమం లేదన్నారు. సిఎం జగన్ మళ్లీ అధికారంలోకి రావడానికి ఇప్పుడు దుల్హన్ పథకం జారీ చేస్తున్నారు కానీ ఇచ్చే ఉద్దేశ్యం లేదన్నారు. ఈ పథకానికి అర్హులైన వారికి షరతులు కూడా పెట్టారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దుల్హన్ పథకంకు రూ.1లక్ష ఎలాంటి షరతులు లేకుండా ఇస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## లీడ్ సంస్థ అధ్వర్యంలో విద్యకు సంబంధించిన అవగాహన




**నంద్యాల విద్య, డిసెంబరు 10, ప్రభాతవార్త:** స్థానిక నంద్యాల పట్టణంలోని పార్కురోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో శనివారం లీడ్ సంస్థ అధ్వర్యంలో తల్లిదండ్రులకు, విద్యకు సంబంధించిన అవగాహన తరగతులు ఏర్పాటుచేయబడినవి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజినల్ అకాడమి ఎక్స్ పర్ట్ జి చంద్రశేఖర్రెడ్డి, సీనియర్ ఏరియా మేనేజర్ అరుణ్కుమార్, కరస్పాండెంట్ ఎంజివి రవీంద్రనాధ్, ప్రిన్సిపాల్ మాధవీలత, పాఠశాల సలహాదారిని కామేశ్వరీలు హాజరై జ్యోతి ప్రజల్వన చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జి చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ మన విద్య విధానంలో మారుతున్న కాలానుగుణంగా మన చిన్నారుల బంగారు భవిష్యత్తు కొరకు ఎన్ఈపి విద్యావిధానం ప్రకారం అంతర్జాతీయ స్టాండెండ్ ఎడ్యూకేషన్కు అనుగుణంగా కమ్యూనికేషన్ సిల్క్ను కోడింగ్ విధానాలను, విద్యను, పెంపొందించుకునే నైపుణ్యాలను ఏర్పాటు చేయబడినది ఈ లీడ్ సంస్థ. ఇందుల్లో చిన్నారుల కమ్యూనికేషన్, స్కిల్స్ స్థాయిలను బట్టి వారికి లెవెల్స్ను కేటాయించడం జరుగుతుంది. ఈలెవెల్స్ 1, 21 వరకు ఉంటాయి. చిన్నారుల స్థాయిలను బట్టి ఆ లెవెల్స్ను కేటాయించడం జరుగుతుంది. ఈవిధంగా మరెన్నో విషయాలను తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చక్కగా వివరించడం జరిగింది. కరస్పాండెంట్, ప్రిన్సిపాల్లు మాట్లాడుతున్న మారుతున్న విద్యావిధానంలో మన చిన్నారుల భవిష్యత్తు ఆనందదాయకంగా ఉండాలి అంటే తప్పనిసరిగా కమ్యూనికేషన్ స్కిల్స్ను అభివృద్ధి చేసుకోవాలని, ఇంకా మరెన్నో విషయాలను అర్థమయ్యేలా తల్లిదండ్రులకు చక్కగా తెలిపారు. ఈకార్యక్రమంలో

## జీతాలు అలస్యం కావడంపై ప్రభుత్వం స్పందించాలి



**నంద్యాల విద్య, డిసెంబరు 10, ప్రభాతవార్త:** నేడు నంద్యాల జిల్లా ఎస్టీయు కార్యాలయం నందు జరిగిన ఎస్టీయు ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్, జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు అజాంబేగ్, మౌలాలిలు మాట్లాడుతూ గత యాభై సంవత్సరాల నుంచి రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు నెల జీతాలు 10వ తేది వచ్చినా బ్యాంకు ఖాతాలో జమకాని దాఖలాలు లేవన్నారు. ఈ ప్రభుత్వం కూడ గతంలోఇంత అలస్యం లేయలేదు. మరి నవంబరు నెలకు మాత్రమే ఎందుకు అలస్యం అవుతుందో ప్రభుత్వం స్పష్టం చేయాలని సంఘం పక్షాన డిమాండ్ చేయడం జరిగిందన్నారు. జీతాలు అలస్యం కావడంతో బ్యాంకు రుణాలు, పిల్లల ఫీజులు, వైద్య ఖర్చులకు, చివరికి ఫోన్ రీచార్జీలకు డబ్బులు లేక పాఠశాల విద్యకు సంబంధించిన అన్ని యాప్స్కు సంబంధించిన పనులు అగిపోయే ప్రమాదం ఉందని అవేదవ వ్యక్తం చేశారు. పాత సమస్యలు పరిష్కారం కాక ఉద్యోగులు సతమతమవుతుంటే ఇప్పుడు జీతాలను అలస్యం చేసి కొత్త సమస్యలు సృష్టించడం పట్ల ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ పరంపర ఇలాగే కొనసాగితే అన్ని యాజమాన్యాలు ఉద్యోగులు ఉద్యమాలకు ఏకం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, సుబ్బయ్య, నాగేంద్రకుమార్, శ్రీనివాసులు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, డిసేంబర్10, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి బెంగుళూరు వాస్తవ్యులు పి.వి.రవింద్ర అనుదాత రూ.1,00,005/-లను, అదే విధంగా కర్నూలు వాస్తవ్యులు జోన్నలగడ్డ మూర్తి దంపతులు రూ.1,00,116/-లను విరాళముగా దాతలు ఇరువురు విడివిడిగా దేవస్థానం ఆదికారులకు శనివారంనాడు విరాళమును అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు. తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## కష్టపడితేనే ఉన్నత శిఖరాలు అధిగమిస్తాం



**చిప్పగిరి, డిసెంబరు 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరిలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సిస్టర్ ఆంటోనేట్ మూడురోజుల పాటు విద్యార్థుల చదువుల పట్ల, వారి ఆరోగ్య విధానాల పట్ల, యుక్తవయసు బాలికల సమస్యలపైన ప్రత్యేకంగా ఆరా తీశారు. శనివారం కస్తూరిబా బాలికల పాఠశాలలో, ప్రిన్సిపల్ షబానా బేగం ఆద్వర్యంలో ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ ప్లేవియా మరియు హెచ్ఎం అజిత ఆద్వర్యంలో 8,9,10వ తరగతి విద్యార్థినులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్బంగా రెవరెండ్ సిస్టర్ ఆంటోనేట్ మాట్లాడుతూ కష్టమైన ఇష్టంతో చదివి ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల పాటించవలసిన నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రత్యేక ఆరా తీసి వారి సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చదువులో మొదటిస్థానంలో ఉన్నానని నిర్లక్ష్యం చేయకూడదని, ఇంకా కష్టపడి చదివి మొదటి ర్యాంకు రావాలనే ఆకాంక్షతో పట్టుదలతో కృషి చేయాలన్నారు. అలాగే చదువులో చివరి స్థానంలో ఉన్నానని నిరాశ చెందకుండ నేను కూడా ఎందుకు మొదటి స్థానంలోకి రాకూడదని, పట్టుదలతో కృషి చేసినప్పుడు విజయం చేకూరక తప్పదని ప్రోత్సాహాన్ని అందించారు. అలాగే ఆరోగ్య సూత్రాలు, పాటించి జాగ్రత్తలు తీసుకున్నప్పుడు సమస్య ఏదైనా సరే దాని నుండి బయటపడుటకు అవకాశం ఉందన్నారు. 8,9,10విద్యార్థిని, విద్యార్థులను ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి చదువు ఏ విధంగా ఉంది, ఏవిధమైన చొరవతో ముందుకెళ్లాలి అనే అంశాలను ఒక్కొక్కరిని ఇంటర్వ్యూ చేసి సమాధానాలు తెలియజేశారు. మూడురోజుల పాటు చిప్పగిరిలో విద్యార్థుల మద్యలో ఉంటూ ఎన్నో జ్ఞానాంశాలను తెలియజేసిన సిస్టర్ ఆంటోనేట్కు చిప్పగిరి విద్యార్థుల తరుపున ఉపాధ్యాయుల తరుపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా, ఇ.మీ స్కూల్ ఉపాధ్యాయులు నాగరాజు, నరేష్, చంద్రమోహన్, రంగ నాయకులు, ఉసేని, మరియా, భారతి, రేష్మ, జ్యోతి, మంజులతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు భారీర్యాలీ



**పత్తికొండ, డిసెంబరు 10, ప్రభాతవార్త :** జూనియర్ కళాశాల గోల్డెన్ ఉత్సవాల సందర్బంగా పూర్వ విద్యార్థులు ఒకరోజు ముందుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఇందులో పూర్వ విద్యార్థులందరు చాలా ఉత్సాహంగా కాలేజీ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నేడు జరిగే కార్యక్రమం గురించి మాట్లాడారు. నేడు జరిగే జూనియర్ కళాశాల గోల్డెన్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోర్ కమిటీ సభ్యులు రామారావు, కళ్యాణ్, నజర్, వీరేశప్ప, సాయిబాబా, గోవిందరాజులు కోరారు.

## ఉమ్మడి జిల్లాలో బాక్సింగ్ జడ్జిగా ఎంపికైన ఫయాజుద్దీన్ను అభినందించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం నగరం పోర్టు స్టేడియంలో నిర్వహించిన జడ్జ్ ఎగ్జామినేషన్ టెస్ట్లో పాల్గొని నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణానికి చెందిన జె.ఫయాజుద్దీన్ బాక్సింగ్లో మొట్టమొదటిసారిగా ఉమ్మడి జిల్లాల జడ్జిగా ఎంపికకావడం జరిగింది. ఈ మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్రెడ్డి సతీమణి, రాష్ట్రథాయ్బాక్సింగ్ ఛైర్పర్సన్ బీసీ ఇందిరారెడ్డిని వారి స్వగృహం నందు ఫయాజుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఫయాజుద్దీన్ భవిష్యత్లో నేషనల్ స్థాయిలో కూడా మరెన్నో పదవులను సాధించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఫయాజుద్దీన్ను బీసీ ఇందిరారెడ్డి అభినందించారు.

## షేక్షావలి, షాషావలి దర్గాను దర్శించుకున్న కడప జడ్జి



**హొళగుంద, డిసెంబరు 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన షేక్షావలి, షాషావలి తాతల దర్గాను కడప జిల్లాకు చెందిన జడ్జి ఖాజావలి హుసేన్ స్వామి వార్లను దర్శించుకున్నారు. ఎల్లార్తి దర్గా నిర్వాహకులు మల్లికార్జున జడ్జి ఖాజావలి హుసేన్కు శాలువా కప్పి పూలమాలతో సన్మించిన ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ గ్రామాల్లో అందరు కలిసికట్టుగా ఉండాలన్నారు. ఎవ్వరు కూడా గొడవలకు వెళ్లకుండ ప్రశాంత జీవనాన్ని గడపాలన్నారు. అలాగే తమ పిల్లలను బాగా చదివించి వారి భవిష్యత్తుకు బంగానే బాటలే వేయాలన్నారు. మహబూబ్భాషా, రాముడు, షాకీర్, జలీల్భాషా, ఎండి కైఫ్, కానిస్టేబుల్ తదితరులున్నారు.

## 12న జిల్లా పురుషుల సీనియర్ హ్యాండ్బాల్ జట్టు ఎంపిక

**నంద్యాల, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి సీనియర్ హ్యాండ్బాల్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఈనెల 12వ తేదిన నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్బాల్ సంఘం ప్రతినిధులు మహబూబ్బాషా, రామేశ్వర్రెడ్డి, రాజకుమార్రెడ్డిలు తెలిపారు. జిల్లా పురుషుల హ్యాండ్బాల్ జట్టు ఎంపిక పోటీలు నంద్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసక్తిగల క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొనాలని వారు కోరారు. ఎంపికైన జిల్లా పురుషుల హ్యాండ్బాల్ జట్టు ఈనెల 18,19 తేదిల్లో విశాఖపట్నంలో జరిగే 51వ రాష్ట్రస్థాయి పురుషుల హ్యాండ్బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటుందని వారు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలి



**మిడుతూరు, డిశంబర్10, ప్రభాతవార్త ;** ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్య పెంచే విషయంలో భాగంగా మంచి పౌష్టికాహారం అందించే బాధ్యతలో కీలకపాత్ర పోషిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులపై రోజురోజుకు పెరుగుతున్న రాజకీయ వేధింపులను ఆపాలని సీఐటీయూ జిల్లా నాయకులు భాస్కర్రెడ్డి, మండల అధ్యక్షులు లింగస్వామి, మండల కార్యదర్శి నాగమణిలు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి లక్ష్యంతో ప్రారంభించిన ఈ లక్ష్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీరు కారుస్తున్నాయన్నారు. ఈ పథకంలో దాదాపు 88 వేల మంది పనిచేస్తున్నా గుర్తింపు కార్డులు గానీ ఎలాంటి భద్రత లేదని కార్మికులతో వెట్టి చాకిరి చేస్తున్నారని వాపోయారు. ఈ సందర్భంగా సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా రహమత్బి, ఉపాధ్యక్షులు నాగలక్ష్మి, కార్యదర్శి రమణమ్మ, సహాయ కార్యదర్శి లక్ష్మిదేవి, ట్రెజరర్గా చంద్రకళను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కర్ణమ్మ, దేవమ్మ, రమణమ్మ, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 13 నుంచి మండలస్థాయి శిక్షణా తరగతులు

**గడివేముల, డిశంబర్10, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక తయారు చేసే నిమిత్తం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 13, 14వ తేదీల్లో మండలస్థాయి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు శనివారం నాడు గడివేముల ఎంపీడీఓ విజయసింహారెడ్డి తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, మండల మరియు గ్రామస్థాయి అధికారులు హాజరుకావాలన్నారు.

## దుర్వేసి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు



చికిత్సలు చేస్తున్న వైద్యాధికారి

**గడివేముల, డిశంబర్10, ప్రభాతవార్త ;** చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో గడివేముల మండలంలోని దుర్వేసి గ్రామంలో శనివారంనాడు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గడివేముల మండల వైద్యురాలు తేజస్విని మాట్లాడుతూ హెచ్ఐవీ ఏమీ అంటువ్యాధి కాదని, ఈ వ్యాధి కేవలం కొన్ని మార్గాల ద్వారా మాత్రమే ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని, రక్తం ఎక్కించుకునే సమయంలో హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఒకరు వాడిన సిరంజిని మరొకరు వాడరాదన్నారు. పరిచయం లేని వ్యక్తులతో అసురక్షితమైన శృంగారంలో పాల్గొనడం వల్ల హెచ్ఐవీ ఎయిడ్స్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలు ఎయిడ్స్పై అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో 105 గ్రామాల్లో లింక్ వర్కర్ స్కీమ్ పనిచేస్తోందని, హెచ్ఐవీ ఎయిడ్స్, సుఖ వ్యాధులు మరియు టీబీ గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా నంద్యాల సూపర్వైజర్ మీరామ్రెడ్డి, లింకు వర్కర్ హుసేని, గ్రామ సర్పంచ్ మమత, వైసీపీ నాయకులు బండపల్లి రమేష్, ఆశావర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 35వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి



**బేతంచెర్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా కిసాన్ సమితి 35వ అఖిల భారత మహాసభలను జయ ప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లంక సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం ఏఐకేఎస్ కార్యాలయంలో శనివారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లంక సుబ్బరాయుడు మాట్లాడుతూ దేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించి పరిష్కరించుకునేందుకు జరగనున్న అఖిల భారత 35వ మహాసభలకు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. కేరళలోని త్రిశూర్ నందు ఈనెల 13వ తేది నుండి 16వ తేది వరకు ఈ మహాసభలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రైతు ఈ మహాసభలకు హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కృష్ణన్న, నీలి వెంకటకృష్ణారెడ్డి, పలువురు గ్రామ నాయకులు వెంకటసుబ్బయ్య, మధుగౌడ్, ఈశ్వర్రెడ్డి, సత్యం, రంగారెడ్డి, రఫి, రమణయ్య, శేషు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్హెడ్ ట్యాంకులకు భూమిపూజ చేసిన ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి



భూమిపూజ చేస్తున్న ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి

**బేతంచెర్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం, పాపసానికొట్టాల గ్రామాల్లో ఓవర్హెడ్ ట్యాంకుల నిర్మాణానికై శనివారం ఆయా సర్పంచ్లతో కలిసి ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి భూమి పూజ చేశారు. డిస్ట్రిక్ మినరల్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.60లక్షలలో రూ.37లక్షలతో 90వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్హెడ్ ట్యాంకును రంగాపురంలో, రూ.23లక్షలతో 40వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్హెడ్ ట్యాంకును పాపసానికొట్టాలలో నిర్మిస్తున్నట్లు ఎంపిపి తెలిపారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి చొరవతోనే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఆయా కార్యక్రమాలలో బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి, వైకాపా నాయకులు బాబుల్రెడ్డి, బుగ్గన చంద్రారెడ్డి, ముర్తుజావలి, గూని నాగరాజు, జగన్మోహన్రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షనర్లకు పథకాలు ఊడగొట్టిన కోతల ప్రభుత్వం

:- పెన్షనర్ల అంత్యక్రియలకు అందించే రూ.25వేలు ఎత్తేసి కన్నీటిని మిగిల్చిన ఘనత వైసిపిది

:- తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి

**ఆదోని,డిసెంబరు 10,ప్రభాతవార్త :** పెన్షనర్లకు పథకాలు ఊడగొట్టిన కోతల ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,సీనియర్ నాయకులు,మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మదిరె భాస్కర్‌రెడ్డి,తెదేపా ఉపాధ్యక్షుడు మాన్వి దేవేంద్రప్ప, ఎల్‌ఎల్‌సి మాజీ చైర్మన్ బసాపురం రామస్వామి,తెదేపా రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు,వడ్డేమాన్ గోపాల్,ఆత్మ మాజీ చైర్మన్,సంభాగల్ ముస్లిం మైనార్టీ నాయకులు సాధీరవుఫ్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని హనవాలు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రజలు వైసిపి పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని నమోదు చేసుకుని తెదేపా పార్టీ ప్రజల తరుపున చేస్తున్న పోరాటానికి మద్దతుగా 9261292612కు మిస్డ్‌కాల్ ఇవ్వాలని ప్రజలకు తెలియజేయాలని నాయకులు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోతేదీ వచ్చిన పెన్షన్ అందడం లేదన్నారు. సబ్‌ట్రెజరీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని రిటైర్డ్ ఫించన్‌దారులు ప్రభుత్వాలు ఎన్ని మారినా ఇలాంటి ప్రభుత్వం ఎప్పుడూ చూడలేదని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు వేధించని విధంగా వైసిపి ప్రభుత్వం పెన్షనర్లను వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు కొత్త పథకాలేమీ తేకపోగా ఉన్న పథకాలు ఊడగొట్టి కోతల ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే పెన్షనర్ల ఊపిరి ఆరిపోయే ప్రమాదం ఉందన్నారు. సకాలంలో పెన్షన్లు అందక పెన్షనర్ల కుటుంబ సభ్యులందరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి నెలా ఈహెచ్‌ఎస్ డబ్బులు చెల్లిస్తున్నా ఎలాంటి లాభం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న డిఆర్‌లు ఎప్పుడొస్తాయో తెలియని అయోమయ



మాట్లాడుతున్న మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ

పరిస్థితిలో పెన్షనర్లు ఉన్నారన్నారు. పెన్షనర్ల అంత్యక్రియలకు అందించే రూ.25వేల ఆర్థిక సహాయాన్ని ఎత్తివేసి భాదిత కుటుంబాలకు కన్నీటిని మిగిల్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని మండిపడ్డారు. పెన్షనర్లకు అన్యాయం చేయాలని చూస్తే వచ్చే ఎన్నికల్లో జగన్‌కు గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ,నారాయణపురం షేక్షావలి,బిటి శ్రీనివాసులు,బోయ రాముడు,మల్లేష్,ఎస్‌వి శ్రీనివాసులు,మాజీ ఎంపిటిసి పక్కీరప్ప,తిక్కన్న,శివయ్యస్వామి,రమేష్,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్స్ రమేష్, రామకృష్ణ,భాష,నాగరాజులు పాల్గొనా ్నరు.

# అబివృద్ధి పనులపై ఉపముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలన





**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్10,ప్రభాతవార్త :** ఏపి ఉపముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రివర్యులు కొట్టు సత్యనారాయణ శనివారంనాడు శ్రీగిరిలోని అబివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో ఈఓ ఎస్.లవన్న,అదికారులతో కలసి అయా ప్రాంతాలను కలియతిరిగారు.కాగా వారు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనబాగ్యం కోరకు సతిసమేతంగా వచ్చిన ఆయన రెండవ రోజునాడు క్షేత్ర అబివృద్ధి పనులపై ఆదికారులను వివారాలు అడిగితెలుసుకున్నారు.ఈక్రమంలోనే ఆలయ పరిసర ప్రాంతాల అబివృద్ధి చేసే క్రమంలో మాస్టర్ ప్లాన్ నమునాను తిలకించి అయా పనుల నిర్వహణా స్థితిగతులను అడిగితెలుసుకున్నారు.శ్రీశైలంకు వచ్చే భక్తులకు సౌకర్యాలు,ఏర్పాట్లపై కూడా తెలుసుకున్నారు.క్షేత్రపరిశీనలో దేవస్థానం అదికారులకు మంత్రి పలు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో ఈఈ రామకృష్ణ,డిఈఈ నరసింహరెడ్డి,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు





**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్10,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంను శనివారంనాడు ఏపి ఉప ముఖ్యమంత్రి,దేవదాయశాఖ మంత్రివర్యులు కోట్టు సత్యనారాయణ సతిస మేతంగా శ్రీశైలంకు మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు.అదే విధంగా తెలంగాణా ఆర్థికశాఖ మంత్రివర్యులు టి.హరిష్‌రావు సతిసమేతంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు.ప్రముఖుల ఇరువురికి ఆలయ రాజగోపురం వద్ద కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా సాదర స్వాగతం పలికారు.తదుపరి ఇరువురు ప్రముఖులు విడివిడిగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్ధప్రసాదాలును అందించారు.తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న శేషవస్త్రులతో సత్కరించి,లడ్డూప్రసాదాలు అందజేసారు.

## అదర్శపాఠశాలలో మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

**పగిడ్యాల, డిశంబరు 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల అదర్శపాఠశాలలో ఈ నెల 12,13 తేదీలలో మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సుభాన్ శనివారం తెలిపారు. మండలంలోని నాలుగు జెడ్పీపాఠశాలలు, రెండు ప్రాథమికోన్నతపాఠశాలలు, బిఆర్ అంబేక్కర్ గురుకులం బాలికల పాఠశాల, కస్తూర్బాపాఠశాల, అదర్శపాఠశాల చెందిన విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటారన్నారు. మండల స్థాయిలో ఐదు ప్రధర్శనలు ఎంపికచేస్తామనీ వారు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర ్శనలో పాల్గొనడం జరుగుతుందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనల ఏర్పాటపై అయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో మాట్లాడం జరిగిందనీ, ఒక కమిటీని ఏర్పాటు చేశామనీ మండల విద్యాధికారి సుభాన్ తెలిపారు.




## 12న శ్లోకా హైస్కూల్ నందు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**నందికొట్కూరు,డిసెంబర్ 10,ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీన ఉదయం 9 గంటలకు పట్టణంలోని శ్లోకా హైస్కూల్ నందు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున ్నట్లుగా మండల విద్యశాఖ అధికారి ఫైజున్నిషాబేగం ఓ ప్రకటనలో తెలిపారు.కావున హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు మీ పాఠశాలకు సంభంధించిన వైజ్ఞానిక ప్రదర్శనకు సంభంధించిన వాటిని ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

**చిప్పగిరి,డిసెంబరు 10,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరిలో జడ్‌పిటిసి విరుపాక్షి గురుస్వామి ఆద్వర్యంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములు శనివారం వేకువజామున భోగేశ్వర దేవాలయంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు,బంధు వర్గాలకు అన్నదాన కార్యక్రమం జడ్‌పిటిసి విరుపాక్షి ఏర్పాటు చేశారు. జడ్‌పిటిసి విరుపాక్షి స్వామి ఇరుముడి కార్యక్రమంలో మండల ఎంపిపి హేమలత భర్త జూటూరు మారయ్య పాల్గొని ప్రసాదం స్వీకరించారు. అలాగే విరుపాక్షి స్వామి అభిమానులు,భక్తులు, బంధువులు పూజల్లో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. జడ్‌పిటిసి విరుపాక్షి స్వామి ఇరుముడి కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి అభిమానులు తరలివచ్చి పూలమాలతో విరుపాక్షి స్వామిని సన్మానించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిప్పగిరి విద్యాకమిటీ చైర్మన్ కేసర గంగాధర్,వైసిపి నాయకులు నాగప్ప,జూటూరు లింగన్న,జయన్న, శ్రీరాములు,వెంకటేష్ పాల్గొన్నారు.



## అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

:- రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య



**పత్తికొండ,డిసెంబరు 10,ప్రభాతవార్త :** అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని ఏపిరైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్యలు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని శాంతిటాలెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సిపిఐ,ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో రైతుసంఘం తాలుక అధ్యక్షులు కారన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి సిపిఐ,సిపిఎం,వైసిపి,తెదేపా, జనసేన,లోక్‌సత్తా పార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సరైన వర్షాలు కురవక అక్టోబరు నెలలో కురిసిన అధిక వర్షాలకు రైతులు వేసిన పంటలు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని,పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలన్నారు. అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు వేరుశనగ,టమోటా,మిర్చి పంటలకు ఎకరాకు రూ.40వేలు,ఉత్తి,పత్తి తదితర వాణిజ్య పంటలకు రూ.60వేల నుండి రూ.70వేలు పంటనష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు వేరైనా రైతులందరి సమస్యలు ఒక్కటేనని రైతుల సమస్యల శాశ్వత పరిష్కారానికై ప్రతిఒక్కరు ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,మండల,పట్టణ కార్యదర్శులు డి రాజాసాహెబ్,ఎన్ రామాంజినేయులు,డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,గురుదాస్,ఏపి రైతుసంఘం తాలుక కార్యదర్శి పెద్దఈరన్న, తుగ్గలి మండల సిపిఐ కార్యదర్శి సుల్తాన్,సిపిఎం నాయకులు రంగారెడ్డి, దస్తగిరి,వైసిపి నాయకులు సోమశేఖర్,తెదేపా నాయకులు బత్తిన వెంకటరాముడు,రామా నాయుడు,జనసేన నాయకులు రాజశేఖర్,లోక్‌సత్తా నాయకులు జయరాముడు,సిపిఐ ప్రజాసంఘాల నాయకులు కృష్ణయ్య,రంగన్న, అల్తాఫ్,నజీర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్‌మెడల్ పొందిన మంత్రాలయం వాసి ఆకారం నిఖీత



**మంత్రాలయం,డిసెంబరు 10,ప్రభాతవార్త :** యూనివర్సిటీ ద్వారా గోల్డ్ మెడల్ పొందిన ఘనత మంత్రాలయం వాసి ఆకారం సుమలత,ప్రహ్లాద శెట్టి దంపతుల కూతురు నిఖీతకు దక్కింది. శనివారం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరుకు చెందిన ఎం విశ్వేశ్వరయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సాంకేతిక విశ్వవిద్యాలయంలో 2015-19బ్యాచ్‌లో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో 4వ ర్యాంక్ సాధించి బంగారు పతకం అందుకున్నారు. విశ్వవిద్యాలయం ద్వారా గోల్డ్‌మెడల్ పొందిన కుమారి ఆకారం నిఖీత గ్రామస్తుల నుండి అభినందనలు అందుకుంటున్నారు.

## వి.ఆర్.ఓ.ల బదిలీల పట్ల అధికారులు నిర్లక్ష్యం వీడాలి



**నందికొట్కూరు,డిసెంబర్ 10,ప్రభాతవార్త:** మండలంలో గత 10 ఏళ్ళుగా పనిచేస్తున్న విఆర్వోల బదిలీల పట్ల అధికారులు నిర్లక్ష్యం వీడాలని దీనిపై సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని సి.పి.ఐ,జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి, ఎం.రమేష్‌బాబు హెచ్చరించారు. శనివారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు మండల కేంద్రంలో ఏడు మంది విఆర్వోలు ఒకే చోట 10 ఏళ్ళుగా పనిచేస్తున్నారని, దీని వల్ల రాజకీయనాయకుల అండతో అవినీతి అక్రమాలకు పాల్పడుతు ప్రజలకు సేవలు అంధించడంలో విఫలమవుతున్నారని వారు ఆరోపించారు. కలెక్టర్ అదేశాలను సైతం లెక్క చేయని విఆర్వో మౌళీబాషపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళుతామని వారు తెలిపారు.

## 11 తేదీ వచ్చిన ఉపాధ్యాయులకు జీతాలు రాలేదు



**నందికొట్కూరు,డిసెంబర్ 10,ప్రభాతవార్త:** జిల్లాలో ఉపాధ్యాయులకు 11వతేదీ వచ్చిన ఇంత వరకు వేతనాలు రాలేదని దీంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు జి.రోశన్న తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన వచ్చే వేతనాలు కొద్ది కాలంగా వేతనాలు ఎప్పుడు వచ్చేది చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయని, కేవలం జీతాల మీద ఆధారపడే ఉపాధ్యాయులు ఒక ప్రణాళికతో ఉంటారని జీతాలు సకాలంలో అందక పోతే మనోవేదనకు గురి అవుతున్నారని, ఉద్యోగ రిత్యా అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన తెలిపారు, ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల మధ్య కనిపించని విభజన రేఖను గీసిందని, ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్ష సాధింపు ధోరణి అవలంభిస్తున్నదని, వేతనాలు సకాలంలో చెల్లించలేని విధంగా ప్రభుత్వం ఉందా అని ఆయన ప్రశ్నించారు. అంతేకాక పెన్స్‌న్‌దారులకు కూడ ఇంత వరకు వేతనాలు రాలేదని వారి భాధలు వర్ణనాతీతమన్నారు. ఏదిఏమైన ప్రభుత్వం ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

:- సిఐటియు మండల అధ్యక్షులు వెంకటేష్



**హొళగుంద,డిసెంబరు 10,ప్రభాతవార్త :** రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సిఐటియు మండల అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని ఇంగళదహాల్ గ్రామంలో కార్మిక రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయన్నారు. కానీ ప్రభుత్వాలు మాత్రం చూసిచూడనట్లుగా ఉండడం సిగ్గుచేటన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడమే రైతుల ఆత్మహత్యలకు కారణమని ప్రభుత్వమే నేరుగా పంటలను కొనుగోలు చేయాలన్నారు. కానీ తూతూమంత్రంగా చేస్తూ కాలయాపన చేస్తున్నాయన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు ఎక్కువగా అమ్ముతుండడంతో వాటివల్ల రైతులు మోసపోతున్నారన్నారు. అలాంటి వారిపై చర్యలు కూడా తీసుకోవడం లేదన్నారు. అలాగే రైతులకు సబ్సిడీ విత్తనాలు,మందులు సరఫరా చేయాలని కోరారు. రెండ్రోజుల క్రితం గ్రామంలో విద్యుత్ ప్రమాదం వల్ల 10ఎకరాల గడ్డివాము కాలిపోయిందన్నారు. కావున ఆ రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. దేశానికి వెన్నముక అయిన రైతును ప్రభుత్వాలు ఆదుకోవాలని లేనిపక్షంలో రైతులకు అండగా ఉండి పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రసాద ,రామాంజి, శీను,చందప ్ప,ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి పరమేష్,నాయకులు వీరేష్, మల్లేష్,పాండు,నాగరాజు పాల్గొన్నారు.

## రైతురక్షణ కాలినడక పాదయాత్రలు జయప్రదం చేయాలి



**దేవనకొండ,డిసెంబరు 10,ప్రభాతవార్త :** ఈ నెల 16నుండి 20వ తేదీ వరకు చేపట్టబోయే రైతురక్షణ కాలినడక పాదయాత్రలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టి,ఏపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం జగదీష్,సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసరావులు తెలిపారు. శనివారం సిపిఐ, ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం నెట్టేకల్ అధ్యక్షతన దేవనకొండలో రైతురక్షణ కాలినడక పాదయాత్రల వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు,వ్యవసాయ రంగానికి మంచి భవిష ్యత్తు ఉండాలంటే రైతుకు రక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసుకున్న పంటలు అధిక వర్షాల కారణంగా లక్షల ఎకరాల్లో నష్టం జరిగి పంట చేతికి రాలేదన్నారు. అలాగే నకిలీ విత్తనాల వల్ల రైతులు ఎకరాకు రూ.లక్ష దాక నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం,జిల్లా వ్యవసాయాధికారులు జిల్లాలో పంటలు బాగా పండాయని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రబీసీజన్‌లో రైతులు వేసుకున్న పంటలు కాపాడుకునేందుకై హంద్రీనీవా ద్వారా మార్చి చివరి దాకా సాగునీరు అందించాలని కోరారు. ఈ నెల 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వేలాదిమంది రైతులతో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రవికుమార్,భాస్కర్,విజయ్,రైతులు రాజన్న,నబీ రసూల్,ఖలీలుల్లాహ్,నరసింహ,రంగస్వామి,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అరాచక పాలనకు తగిన బుద్ధి చెప్పాలి

## - పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు



ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబుతో బొమ్మనశివశంకర్‌రెడ్డి, బలరాంగౌడ్, నాయకులు

**వెల్దుర్తి, డిసెంబర్10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు ప్రజలతో అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 10, 11, 14, 15వార్డుల్లో శనివారం మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరారంగౌడ్ అధ్యక్షతన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెఇ శ్యాంబాబు జిల్లాతెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి హాజరై ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను లిఖిత పూర్వకంగా నమోదు చేసుకొన్నారు. రాబోవు రోజుల్లో చంద్రబాబునాయుడు సారధ్యంలో మీకు మంచి రోజులు వస్తాయని శ్యాంబాబు ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మనశివశంకర్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, బొమ్మన రమాకాంత్‌రెడ్డి, వీరభద్రుడు, సూదేపల్లి జయరాముడు, మెకానిక్ నారాయణగౌడ్, బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్, రామచంద్రనాయుడు, చిన్నగోపాల్‌గౌడ్, ఈ.యల్.తిరుమలేష్‌గౌడ్, యం.బజారు, మాజీ జడ్పీటిసి ఐజయ్య, తాండ రాజునాయక్, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్‌మల్లెపల్లి శేఖర్‌గౌడ్, మదార్‌పురం మనోహర్, గుంటుపల్లి రాజశేఖర్, రాఘవేంద్రగౌడ్, రాంబాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీమొత్తంలో కర్ణాటక మద్యం స్వాధీనం

## - ముగ్గురిపై కేసు నమోదు



**మంత్రాలయం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని టి.నారాయణపురం గ్రామంలో భారీమొత్తంలోకర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జయరాం నాయుడు శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు కోసిగి మండలం దొడ్డి బెళగల్ గ్రామానికి చెందిన బోయ రామకృష్ణ, పరసాని వీరేష్, కాటిగేని వీరేష్ అనే ముగ్గురు వ్యక్తులు కర్ణాటక నుండి మూడు స్కూటర్లపై మద్యాన్ని తీసుకొని వస్తుండగా రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు చెప్పారు. వీరివద్ద నుండి 35 బాక్సుల మద్యం పట్టుకున్నట్లు వెల్లడించారు. సుమారు 3360 మద్యం టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటివిలువ బహిరంగ మార్కెట్‌లో రూ,1,40,000 ఉంటుం దన్నారు. మూడు స్కూటర్లను సీజ్‌చేసి, ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరివెంట ఎస్ఐ సోమశేఖర్‌రావు, హెడ్ కానిస్టేబుళ్ళు చంద్రమౌళి, రబ్బాని, గోపాల్, లింగప్రసాద్ కానిస్టేబుళ్ళు నరసింహారెడ్డి, రాధమ్మ, ఇందు, చంద్రన్న తదితరులు ఉన్నారు.

## శ్రీ మద్దిలేటి స్వామి క్షేత్రంలో

# కిక్కిరిసిన భక్తజనం

## - రూ.7.45లక్షల ఆదాయం



ఆలయ చైర్మన్, ఈవోకు విరాళం అందజేస్తున్న దాతలు

**బేతంచెర్ల, డిసెంబర్10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామశివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి జోరువానలోను శనివారం భక్తజనం పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు స్వామిఅమ్మవార్ల దర్శనానికై తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ జనసందోహంగా మారాయి. స్వామి అమ్మవార్లకు భక్తులు వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రమణారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు వివిధ సేవల రూపంలో విరాళాల రూపంలో రూ.7,45,156ల ఆదాయాన్ని చేకూర్చినట్లు ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడు, ఈవో పాండురంగారెడ్డి తెలిపారు. వచ్చిన ఆదాయంలో పెద్దమల్కాపురానికి చెందిన స్వామిరెడ్డి నాగమ్మల జ్ఞాపకార్థం వారి కుమార్తె కె.రత్నాలు స్వామివారి ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.2లక్షల చెక్కును, చిన్నరాజుపాలెనికి చెందిన కె.కృష్ణయ్య కుమారుడు చిన్నపెద్దయ్య రూ.1,01,116లు విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు. దాతలను స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి ప్రత్యేక దర్శనం చేయించారు.

## ప్రభుత్వ వైద్యశాలలో మరోసారి పాము కలకలం..



**ఎమ్మిగనూరు క్రైం డిసెంబర్ 10 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాల నందు సెప్టెంబర్ 23వ తేదిన మొదటి సారిగా పాము రావడంతో రోగులు, ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. శనివారం రెండవ సారి ప్రభుత్వ వైద్య శాలలో పాము కలకలం రేపింది. ప్రభుత్వ వైద్యశాలో పాము కనిపించడంతో రోగులతో పాటు అందరూ ఒక్కసారిగా కంగుతిన్నారు. ప్రభుత్వ వైద్యశాలో పామును చూసిన రోగులు భయభ్రాంతులకు గురై పరుగులు పెట్టి ప్రభుత్వ వైద్యశాల వైద్యులకు సమాచారం అందించారు. దీంతో వారు పాములు పట్టే వ్యక్తిని రప్పించి ఆ పామును పట్టుకోవడం జరిగింది. ఆ పాము ఎవ్వరికి ఎలాంటి అపాయం కలిగించకపోవడంతో అందరూ ఊపిరి పిల్చుకున్నారు.

## అధికంగా అభిమాన్నించే

## అన్‌లైన్ గ్రోసరీ స్టోర్‌గా బిగ్‌బాస్కెట్




**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 10, ప్రభాతవార్తః** టాటా గ్రూప్‌కు చెంది బిగ్‌బాస్కట్ ఇటీవలనే కర్నూలు మార్కెట్‌లో ప్రవేశించడంతో పాటుగా స్థానిక ప్రజల నుంచి అపూర్వ అదరణ పొందింది. ఈనగరంలో ప్రజలు విస్తృ శ్రేణిలో ఉత్పత్తులను ఈ యాప్ ద్వారా అర్డర్‌చేస్తున్నారు. వీటిలో బియ్యం, పప్పులు, మసాల, నూనెలు, వ్యక్తిగత సంరక్షణ, కిచెన్ నిత్యావసర వస్తువులు వంటివి కనీసం 6 శాతం తగ్గింపుతో పొందుతున్నారు. అత్యంత వేగంగా విస్తరిస్తున్న బిగ్‌బాస్కెట్ యొక్క నెట్‌వర్క్‌కు కర్నూలు ఒకటి. ఈసందర్భంగా బిగ్‌బాస్కెట్ బిజినెస్ హెడ్ హర్షజెట్టి మాట్లాడుతూ భారతీయుల వినియోగదారుల గ్రోసరీ అవకాశాలను తెలుసుకోవడానికి మేం అసక్తి కనబరుస్తు కర్నూలు ప్రజలకు మాసేవలు విస్తరించడం పట్ల సంతోషంగా ఉన్నామన్నారు. బిగ్‌బాస్కెట్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 400కు పైగా నగరాల్లో తమ సేవలను అందిస్తు ప్రతిరోజు నగరంలో అతితక్కువ ధరలతో అత్యున్నత నాణ్యమైన ఉత్పత్తులను స్థిరంగా డేలివరిచేయడం ద్వారా ఈ అన్‌లైన్ గ్రోసరీ మార్కెట్ ఎన్నో మైలురాళ్ళను సృష్టించింది. ఈకంపేనీ యొక్క ప్రస్తుత ఆదాయం 1.2 బిలియన్ డాలర్లుగా నిలిచిందని జెట్టి తెలపారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా

## మారండి - బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో స్థానిక గ్రౌండ్ ఆవరణంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ వారు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థ్రాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త గాలి మద్దిలేటిరెడ్డి తనయుడు గాలి సీతారామిరెడ్డి మరియు ముత్తుకూరు శ్రీనివాసులు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి అవసరమైన బ్లడ్ గ్రూపుకు సంబంధించిన రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఎన్నో చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సభ్యులు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా యువత సమాజంలో చెడు అలవాట్లను దూరంచేసుకుని ఇటువంటి మంచి కార్యక్రమాలకు చేయూతనిస్తూ, ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఇలాంటి కార్యక్రమాలలో ముందుండి ఇతరులను ప్రోత్సహించాలని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు ప్రతిఒక్కరు సహకరించాలని ఒకరిని చూసి మరొకరు ఇలాంటి కార్యక్రమాల పట్ల ఆసక్తి కలగజేయాలని ఆమె తెలిపారు. రక్తదాన కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అదే విధంగా రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి, లాయర్ బాబు, పవన్, ముజీబ్, రఫి, చరణ్, దాదాపీర్, ఇద్రూస్‌బాషా, రామకృష్ణ, మస్తాన్ వలి, సందీప్, మహమ్మద్, అత్తార్ ఆరిఫ్, జావీద్, శివ, నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి ఎర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆంతోనీస్ అనాథ ఆశ్రమానికి బ్రదర్ అలెగ్జాండర్

# సేవలు మరువలేనివి - డా.ం యం.బాలస్వామి

**ఆదోనిలీగల్, డిశంబర్10, ప్రభాతవార్త ;** ఆదోనిలో ఉన్న సెయింట్ ఆంతోనీస్ అనాథాశ్రమ బోర్డింగ్ విద్యార్థులకు బ్రదర్ అలెగ్జాండర్ చేసిన సేవలు మరువరానివని ఆర్ట్స్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ యం.బాలస్వామి అన్నారు. శనివారం ఆదోనిలోని రైల్వేస్టేషన్ అవతలి వైపు ఉన్న అనాథ ఆశ్రమంలో భారీ పూర్వపు విద్యార్థుల కలయిక సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కథోలిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ అనాథాశ్రమ విద్యార్థులు నేడు ఉన్నతమైన పదవుల్లో జీవనోపాధి పొందుతూ విదేశాల్లో సైతం రాణిస్తుండడం హర్షనీయమన్నారు. ఎక్కడో మైసూరులో పుట్టి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆదోనిలోని అనాథాశ్రమ బోర్డింగ్ విద్యార్థులకు సేవలు అందించడం అభిందనీయమన్నారు. బ్రదర్ అలెగ్జాండర్ సేవలు గుర్తించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బోర్డింగ్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ జాన్ డేవిడ్, బాలయేసు లోకదళ్, బోర్డింగ్ పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.



## స్థలం కోసం ఘర్షణ



**నందికొట్కూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఇంటి ముందు స్థలం విషయంలో జరిగిన గొడవలో ఈడిగ శ్రీను వాసులు అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం ఉదయం ఇంటి ముందు కళ్ళాపు చల్లుతున్న సమయంలో నీరు ఒక వైపుకు రావడంతో ఈడిగ శ్రీనువాసులు వివేకానందకు చెందిన కుటుంబ సభ్యులకు ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో మాటకు మాట పెరగి వివేకానంద భార్యపై ఈడుగుశ్రీను వాసులు రోకలి బండతో దాడి చేశారు. అక్కడే ఉన్న వివేకానంద ఈడిగ శ్రీనువాసులుపై గొడ్డలితో దాడి చేయడంతో అతనికి తీవ్రగాయాలలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే బ్రాహ్మణకొట్కూరు పోలీసులు కేసు నమోదు చేసి ఇది రాజకీయమా లేక వ్యక్తిగత గొడవలా అనే కోణంలో విచారిస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు,

## శ్రీ రాఘవేంద్రస్వామిని

## దర్శించుకున్న విదేశీ భక్తులు

### - ప్రత్యేకంగా ఆశీర్వదించిన పీఠాధిపతి





**మంత్రాలయం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాల యం శ్రీ రాఘవేంద్రస్వామిని విదేశీ భక్తులు అధిక సంఖ్యలో శనివారం దర్శిం చుకున్నారు. ముఖ్యంగా జర్మనీ, దక్షిణాఫ్రికా, రష్యా, పోలండ్ తదితర దేశాలకు చెందిన సుమారు 100 మంది విదేశీ భక్తులు స్వామివారిని దర్శించు కున్నారు. భక్తిమార్గ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్వామివారిని దర్శించుకున్నట్లు మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ దేవత మంచాలమ్మ, జగద్గురువులు శ్రీ రాఘవేంద్రస్వామి వారి గురించి వివరంగా తెలుసుకు న్నారు. విదేశీ భక్తులకు పీఠాధిపతి అనుగ్రహ సందేశం అందించారు. శ్రీ రాఘవేం ద్రస్వామి అద్భుత కార్యాలను విదేశీ భక్తులకు తెలియజేశారు. సర్ థామస్ మన్రో రచనల గురించి వివరించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి సజీవ సమాధి విషయా లను చర్చించారు. విదేశీ భక్తులు శ్రీ రాఘవేంద్రస్వామి స్తోత్రాలను పఠించారు. అనంతరం పీఠాధిపతి విదేశీ భక్తులను ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## శివభాష్యం గౌడ్ విగ్రహావిష్కరణ

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెఇ ప్రభాకర్



**కర్నూలు క్రైం, డిసెంబరు 10, ప్రభాతవార్త :** నగరంలోని బిసి భవన్‌లో జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కమట్టల శ్రీనివాసులు అధ్వర్యంలో శివ భాష్యంగౌడ్ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సాగునీటి కోసం శివభాష్యం గౌడ్ సేవలు మరువలేనివి అన్నారు. ముని మడుగుల వాగుమీద ప్రాజెక్టు గురించి ఐదు దశాబ్దాలు అహర్నిశలు కృషిచేసి ప్రాజెక్టు సాధించారని కొనియాడారు. ప్రస్తుతం ప్రాజెక్టు కింద ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల్లో ఎనిమిది గ్రామాల పరిధిలోని 13 ఎకరాల సాగుకు కృషిచేశారని కరువు భారీన ఉన్నటువంటి రైతులకు విముక్తి పరిచారని తెలిపారు. శివభాష్యం గౌడ్ బిసిల అందరికి అదర్శంగా నిలిచారన్నారు. ఆయన సేవలు గుర్తించి ప్రభుత్వం ఆత్మకూరులో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని తెలిపారు. 1905లో ఈప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిందని అక్కడ ఉన్నటు వంటి ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని ప్రాజెక్టు సాధనలో కృషిని గుర్తించే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శివభాష్య సాగర్ ప్రాజెక్టుగా ఉంచారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల బిసిలు సమాజసేవలో భాగమై బిసిల అభ్యున్నతికి కృషి చేయాలని వారు తెలియజేశారు. శివభాష్యం సేవలను గుర్తించి ప్రభుత్వం డాక్టరేట్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో 25వ వార్డు కార్పొరేటర్ చిట్టె సత్య నారాయణమ్మ, సీనియర్ బిసి నాయకుడు గడ్డం రామకృష్ణ, ఎం రాంబాబు, శివభాష్యం కుమారులు, మల్లిఖార్జునగౌడ్, కర్ణగౌడ్, భూషన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, వివిధ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలన దున్నపోతు

## మీద వర్షంపడినట్టే



**కర్నూరు న్యూసిటి, డిసెంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్‌కు మత్తు పదార్థాలు, డ్రగ్స్ ఎగుమతి కేంద్రంగా మార్చారని తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, తెలుగు యవత పార్లమెంటు అధ్యక్షులు ఎస్ అబ్బాస్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పిజి గోపినాథ్, ప్రభాకర్‌యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి మహేష్‌నాయుడు, మోతిలాల్, సనా గంగాధర్‌గౌడ్ తెలుగు కార్యకర్తలతో కలిసి డ్రగ్స్, గంజాయి ఎగుమ తులను వ్యతిరేకంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన చూస్తే దున్నపోతుపై వర్షం పడి నట్లుందని తెలియజేస్తు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఒకప్పుడు దేశం మొత్తానికి బియ్యం ఎగుమతి చేస్తు అన్నపూర్ణగా పెరొందిన ఆంధ్రప్రదేశ్ నేడు జగన్‌రెడ్డి పాలనలో గంజాయి, డ్రగ్స్‌కి నిలయంగా మారిందని దుయ్యబట్టారు. ఏపిలో 18,267 కేజిల డ్రగ్స్‌ను సిఆర్‌పిఎఫ్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. 1057కేజిల గంజాయి, 95 కోట్ల విలువైన 165 టన్నుల ఎర్రచందనాన్ని కేంద్ర బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు అక్రమ సంపాదన కోసం రాష్ట్రం గంజాయి, డ్రగ్స్ మాఫియాలను పెంచి పోషిస్తు జాతిని నిర్వీర్యం చేస్తున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగానికి ప్రధాన కారణం నిరుద్యోగం, ఉపాధిలేని నిరుద్యోగుల భవిష్యత్తుపై నిరాశ నిస్పృహలకు లోనై మత్తు పదార్థాలకు బానిసలై ఆత్మహత్యలకు పాల్పడు తున్నారన్నారు. తూర్పుగోదావరి, విశాఖ ఏజెన్సి ఏరియాల్లో విజయసాయిరెడ్డి స్థానిక వైసీపీ నేతల సూచనలతో సుమారు 15 వేల ఎకరాల్లో గంజాయి సాగవుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి డ్రగ్స్, గంజాయి ఎగుమతులను అరికట్టాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి ఇచ్చిన హామి మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి యువతను మత్తుపదార్థాలకు దూరమయ్యేలా చూడాలని కోరారు.